ఆంధ్ర ప్రదేశ్
మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లలో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102
# విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 64 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం 04 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02




## ఇండియన్ నేవీ అమ్ములపొదిలోకి ఐఎన్ఎస్ ‘అరిదమాన్’

- ♦ శత్రువులకు చిక్కని ‘తారాగిరి’
- ♦ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా కమిషన్
- ♦ అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ తారాగిరి శుక్రవారం జలప్రవేశం

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అణుశక్తితో రూపొందించిన జలాంతర్గామి ఐఎన్?ఎస్? అరిదమాన్?ను లాంఛనంగా ప్రవేశపెట్టారు రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్. ఫలితంగా అణు నావికాదళ విభాగం మరింత బలోపేతం అయింది. అంతకుముందు అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ తారాగిరి శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమానికి సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. భారత్? అత్యంత గోప్యంగా షిప్ సబ్‌మెర్సిబుల్ బాలిస్టిక్ న్యూక్లియర్ (ఎస్ఎస్‌బీఎన్) ప్రాజెక్ట్?ను తీసుకువచ్చింది. ఈ ప్రాజెక్ట్ కింద ఐఎన్ఎస్ అరిహంత్ మొదటి నౌక కాగా, దాని తర్వాత ఐఎన్ఎస్ అరిఘాట్ అనే మరో నౌక వచ్చింది. తాజాగా మూడో నౌక ఐఎన్?ఎస్? అరిదమాన్?ను కమిషన్ చేశారు. విశాఖపట్నంలో నిర్మించిన ×చీూ



## తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి

- ❖ హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్–2026
- ❖ ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందన్న సీఎం
- ❖ టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమని వెల్లడి
- ❖ తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలి

**“మా డీఎన్ఏలోనే టెక్స్‌టైల్స్ ఉందని తెలంగాణ ప్రజలు గర్వంగా చెప్పుకోవచ్చు. పోచంపల్లి ఇక్కత్ నుంచి గద్వాల చీరల వరకు, వరంగల్ దురీస్ నుంచి నారాయణపేట చీరల వరకు ప్రసిద్ధి. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమది. 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. మా దగ్గర అత్యుత్తమ మానవ వనరులు ఉన్నాయి. మనందరం కలిసికట్టుగా ప్రపంచానికే గేమ్ ఛేంజర్‌గా నిలిచే సమగ్ర వస్త్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించగలం”**

**-రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి**

2047 నాటికి తెలంగాణ దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

## నెర్వ్ సెంటర్‌గా అమరావతి

- అమరావతిని నాశనం చేయాలని చూస్తే మేం శాసనం చేశాం: సీఎం చంద్రబాబు
- అమరావతి బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం వల్ల మనకు గుర్తింపు, గౌరవం దక్కిందని రాజధాని ఉంటేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందని వెల్లడి
- తెలంగాణకు మేము వ్యతిరేకం కాదు
- తెలంగాణ నా బ్రెయిన్ చైల్డ్
- ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా
- ఆ గౌరవాన్ని ఎప్పుడూ పోగొట్టుకోను
- పెండింగ్ బిల్లుల విడుదలకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామన్న అధికారులు
- అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు








- ★ కువైట్ చమురు రిఫైనరీలో మంటలు
- ★ అమెరికా ఎఫ్–35ని కూల్చేశాం : ఇరాన్
- ★ తదుపరి లక్ష్యాలు బ్రిడ్జిలు, ఎలక్ట్రిక్ విద్యుత్ ప్లాంట్లే : ట్రంప్ హూంకరింపు
- ★ మధ్యప్రాచ్యంలో పాక్షికంగా ధ్వంసమైన అతి పెద్ద బ్రిడ్జి
- ★ గల్ఫ్‌లోని ఎనిమిది కీలక వంతెనలు ఐఆర్‌జీసీ టార్గెట్
- ★ ఒత్తిడి పెంచుతున్న ట్రంప్... లొంగబోమన్న ఇరాన్
- ★ హోర్ముజ్‌పై పిల్లిమొగ్గలు
- ★ అమెరికా వైమానిక బలమే టార్గెట్
- ★ కువైట్‌కు బహ్రెయిన్ నుంచి డ్రోన్ నిరోధక వ్యవస్థ
- ★ పశ్చిమాసియా యుద్ధంలో లక్ష్యాలు
- ★ గందరగోళంలో ఆ రెండు దేశాలు : అరాగ్చి
- ★ అప్పుడు యురేనియం నిల్వలని ఆరోపణ.. ఇప్పుడు వంతెనలపై యుద్ధం
- ★ ఇరాన్‌లోని ఎత్తైన వంతెనను కూల్చేసిన అమెరికా
- ★ గల్ఫ్‌లోని 8 బ్రిడ్జిలతో ఐఆర్‌జీసీ హిట్ లిస్ట్
- ★ అచ్చం అలాగే ప్రతీకారం తీర్చుకుంటాం : ఐఆర్‌జీసీ
- ★ అమెరికా ఆర్మీ చీఫ్ రాజీనామా
- ★ అటార్నీ జనరల్‌కు ఉద్వాసన
- ★ టెహ్రాన్‌లో కీలకమైన వంతెనకు నష్టం

పశ్చిమాసియాలో నెలరోజుల క్రితం మొదలైన యుద్ధం ఇప్పట్లో ఆగేలా కన్పించడం లేదు. ఇజ్రాయిల్–అమెరికా, ఇరాన్ సేనల మధ్య పోరు రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇజ్రాయిల్‌పైనే కాకుండా కువైట్, బహ్రెయిన్ వంటి గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు శుక్రవారం కూడా కొనసాగాయి. కువైట్‌లో ప్రభుత్వ చమురు రిఫైనరీ మినా అల్–అహ్మదీపై డ్రోన్లతో ఇరాన్ దాడి చేయడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. వాటిని అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ తెలిపింది. కువైట్‌లోని డీశాలినేషన్ (సముద్రపు నీటిని మంచినీరుగా మార్చే కేంద్రం) ప్లాంటుపై కూడా ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. కాగా అమెరికాకు చెందిన మరో ఎఫ్–35 యుద్ధ విమానాన్ని కూల్చివేశామని ఇరాన్ ప్రకటించింది. ఈ దాడిలో విమాన పైలట్ ప్రాణాలతో బతికి బయటపడే అవకాశాలు లేవని తెలిపింది. ఇరాన్ దాడిలో అమెరికా యుద్ధ విమానం కూలిపోవడం ఇది రెండోసారి. అయితే తాజా దాడిపై అమెరికా ఇంకా స్పందించలేదు. ఇదిలావుండగా టెల్ అవీవ్, ఓడరేవు నగరమైన ఇలత్‌లపై దూర శ్రేణి క్షిపణులతో దాడి చేశామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ఒక ప్రకటనలో తెలిపారు. అబూధాబీలోని హబ్షన్ గ్యాస్ కేంద్రంపై జరిగిన వైమానిక దాడిని అడ్డుకునే క్రమంలో శకలాలు భూమిపై పడ్డాయి. ఆ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అయితే ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. ఘటన జరిగిన తర్వాత గ్యాస్ కేంద్రంలో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అమెరికా–ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఇరాన్‌కు చెందిన క్వెషమ్ దీవిలోని ఓ ఓడరేవు దెబ్బతిన్నది. రాయిటర్స్ సంస్థ తాజాగా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రం దీనిని ధ్రువీకరిం చింది. దాడి కారణంగా ఓడరేవులో కార్యకలాపాలు గురువారం తాత్కాలికంగా నిలిచి పోయాయి. పోర్ట్ ప్రాంతం నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. మరోవైపు ఇరాన్ ప్రతీకార దాడులతో గల్ఫ్‌దేశాల్లో అగ్ని జ్వాలలు ఎగిసిపడ్డాయి. సౌదీలో ఉన్న అమెరికాకు చెందిన కీలక రాడార్ వ్యవస్థను ఇరాన్ దెబ్బతీసింది. మరో ఎఫ్..35 విమానా న్ని కూల్చేసింది. అయితే అధి ఎఫ్ 35 ఈగా నిర్ధారించారు. పైలెట్‌ను ఇరాన్ అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

## ‘ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం’

- ♦ అసోం ఓటర్లకు అమిత్ షా హామీలు
- ♦ ఏప్రిల్ 9న అసోం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ఈ
- ♦ క్రమంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- ♦ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు
- ♦ గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడదు : అమిత్ షా
- ♦ వివక్ష లేని పాలనను అందించడానికి ఎన్‌డీఏ కృషి : యూపీ సీఎం యోగి

అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులను అరికడుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. అలాగే చొరబాటుదారులను అసోం నుంచి వెనక్కి పంపుతుందని వెల్లడించారు. గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక పెద్ద డెయిరీని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.



# పోరు ఉధృతం

**ఒత్తిడి పెంచుతున్న ట్రంప్... లొంగబోమన్న ఇరాన్**

నయానో భయానో ఒప్పందం కుదుర్చుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, ఎలక్ట్రిక్ విద్యుత్ ప్లాంట్లపై బాంబు దాడులు చేస్తామని బెదిరించారు. 'ఇరాన్‌లో ఇంకా మిగిలిన ఆస్తులేమైనా మిగిలి ఉంటే వాటిని ధ్వంసం చేసే పనిని మా సైన్యం ఇంకా ప్రారంభించలేదు. తదుపరి లక్ష్యం బ్రిడ్జిలు. ఆ తర్వాత ఎలక్ట్రిక్ విద్యుత్ ప్లాంట్లు' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు. 'ఏం చేయాలో ఇరాన్ నాయకత్వానికి తెలుసు. ఆ పని చేయడం కూడా తెలుసు. త్వరపడండి' అని అందులో హెచ్చరికలు చేశారు. బ్రిడ్జి కూల్చివేతపై ట్రంప్ సంతోషం వ్యక్తం చేశారు. 'ముందున్నది మొసళ్ల పండుగ' అంటూ ఇరాన్ నాయకత్వాన్ని బెదిరించే ధోరణితోనే ట్రూత్ సోషల్‌లో ఆయన ఆ పోస్ట్ పెట్టినట్టు కన్పిస్తోంది. దాడికి సంబంధించిన దృశ్యాలను ట్రంప్ ఆ పోస్టుకు జత చేశారు. ఇలాంటివే మరిన్ని దాడులు జరుగుతాయని హూంకరించారు. ఆలస్యం కాకముందే తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని సుద్దులు చెప్పారు. ఈ ఘటనపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తీవ్రంగా స్పందించారు. 'పౌర మౌలిక సదుపాయాలపై దాడి చేయడాన్ని చూస్తుంటే గందరగోళంలో ఉన్న శత్రువు ఓటమికి, నైతిక పతనానికి ఈ ఘటన సంకేతంగా కన్పిస్తోంది' అని వ్యాఖ్యానించారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు సహా పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేసినంత మాత్రాన ఇరాన్ ప్రజలు లొంగబోరని స్పష్టం చేశారు.

**హోర్ముజ్‌పై పిల్లిమొగ్గలు**

హోర్ముజ్ జలసంధిని తెరవాలంటూ నిన్నటి వరకూ గట్టిగా పట్టుపట్టిన ట్రంప్ ఇప్పుడు కొంత మెత్తపడినట్టు తెలుస్తోంది. హార్మూజ్‌ను ఇరాన్ మూసివేసినప్పటికీ ఆ దేశంపై సైనిక చర్యను ముగించాలని తాను కోరుకుంటున్నానని ఆయన తన సహాయకులకు చెప్పారని సమాచారం. జలసంధిని బలప్రయోగంతో తెరిపించాలన్న ట్రంప్ ప్రతిపాదనను చైనా, రష్యాలు ఇప్పటికే వ్యతిరేకించగా తాజాగా బహ్రెయిన్ వాటితో జత కలిసింది. జలసంధిలో చమురు నౌకల సురక్షిత ప్రయాణంపై పర్యవేక్షణ కోసం ఇరాన్, ఒమన్‌లు ఓ ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి.

**అమెరికా వైమానిక బలమే టార్గెట్**

అమెరికా వైమానిక దళం విజయాలకు కారణమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ విరుచుకు పడుతోంది. గత నెల 27న సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో అమెరికా వైమానిక దళానికి చెందిన ఈ–3 సెంట్రీ (ఎయిర్ బార్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్) యుద్ధ విమానం దెబ్బతిన్న విషయం తెలిసిందే. అంతకుముందు మార్చి 13న ఐదు కేసీ–135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు దెబ్బతిన్నాయి. ఫిబ్రవరి 28న పోరు ప్రారంభమైనప్పటి నుంచి బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈలలోని కనీసం ఏడు అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడులు జరిపింది. ఈ దాడులలో రాడార్ వ్యవస్థలు, ఉపగ్రహ కమ్యూనికేషన్స్ అండ్ మిషన్ వ్యవస్థలు, కీలక విమానాలు ధ్వంసమయ్యాయి. ఇవన్నీ మధ్యప్రాచ్యంలో దాడులను పసిగట్టేందుకు, విమానాల రీఫ్యూయలింగ్‌కు, గగనతల దాడులకు అమెరికా దళాలు ఆధారపడుతున్న మౌలిక సదుపాయాలే. యుద్ధ ప్రారంభ సమయంలో అమెరికాకు చెందిన కమ్యూనికేషన్స్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడులు జరిపింది. ఖతార్, యూఏఈలలోని రాడార్ వ్యవస్థలపై దాడులు చేసింది. ఆ తర్వాత క్షిపణి రక్షణకు చెందిన మౌలిక సదుపాయాలపై దాడులు జరిగాయి. సౌదీలోని అమెరికా రాడార్ వ్యవస్థపైనా ఇరాన్ విరుచుకుపడింది.

**కువైట్‌కు బహ్రెయిన్ నుంచి డ్రోన్ నిరోధక వ్యవస్థ**

కువైట్ రిఫైనరీపై ఇరాన్ దాడి చేసిన నేపథ్యంలో గల్ఫ్‌లో బ్రిటన్, కువైట్ ప్రయోజనాలను కాపాడే విషయంలో సాయపడాలని బహ్రెయిన్ నిర్ణయించింది. కువైట్‌కు రాపిడ్ సెంట్రీ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను పంపుతోంది. ఈ వ్యవస్థ తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లను కూల్చివేస్తుంది. కువైట్ యువరాజు ప్రిన్స్ సబహ్ అల్–ఖలీద్ అల్ సబహ్‌తో శుక్రవారం ఉదయం బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ టెలిఫోన్ సంభాషణ జరిపారు. కువైట్ చమురు రిఫైనరీపై జరిగిన ఇరాన్ డ్రోన్ దాడిని ఆయన ఖండించారు.

## 'ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం'

ప్రతి గిరిజన కుటుంబానికి ఒక ఆవు, ఒక గేదెను ఇస్తుందని స్పష్టం చేశారు. అసోంను కాంగ్రెస్ పార్టీ చొరబాటుదారులకు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఈ మేరకు అసోంలోని గోల్పారాలో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ అసోంను చొరబాటుదారులకు కేంద్రంగా మార్చింది. వారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గిరిజన ప్రాంతాల్లోకి కూడా చొరబాటుదారులు వస్తారు. వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చొరబాటుదారులను ఎంపిక చేసి వెనక్కి పంపుతుంది. చొరబాటుదారులందరినీ గుర్తించాం. ప్రస్తుతం సమయం కొంచెం తక్కువగా ఉంది. మాకు ఐదేళ్ల సమయం ఇవ్వండి. మేము గుర్తించిన చొరబాటుదారులను దేశం నుంచి వెళ్లగొడతాం. కాంగ్రెస్ పాలనలో గిరిజన సమాజ అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ రూ. 25,000 కోట్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం దాన్ని రూ. 1.38లక్షల కోట్లకు పెంచింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడదు : అమిత్ షా**

కాంగ్రెస్ పదేపదే ఎన్నికల్లో పోటీ చేయడానికి అసోంకు వస్తుందని, కానీ ఇక్కడి గిరిజనుల సంక్షేమం గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదని అమిత్ షా ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచాయని, కానీ వారు (కాంగ్రెస్) ఒక్క గిరిజన మహిళనూ రాష్ట్రపతిని చేయలేదని అన్నారు. కేవలం ప్రధాని మోదీ మాత్రమే గిరిజన సోదరి ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశారని వెల్లడించారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) ద్వారా అడ్డుకునే వీలు ఉంటుందని షా వ్యాఖ్యానించారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అసోం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంపై ఆయన మండిపడ్డారు. "దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాల కళ, సంస్కృతి, వంటకాలు, వస్త్రధారణ, సంగీతం, నృత్యాలను ప్రధాని మోదీ ప్రపంచ వేదికపై ప్రోత్సహించారు. ఈ దుధ్నోయ్ నదిని పాల నది అని పిలుస్తారు. అందుకే దీనికి దుధ్నోయ్ అనే పేరు వచ్చింది. ఇక్కడ ఒక్క డెయిరీ అయినా ఉందా?. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అసోంలో ప్రతి జిల్లాలోనూ ఒక డెయిరీని ఏర్పాటు చేస్తుంది. అలాగే ప్రతి గిరిజన కుటుంబానికి ఒక ఆవు, ఒక గేదెను అందిస్తుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**వివక్షలేని పాలనను అందించడానికి ఎన్‌డీఏ కృషి : యూపీ సీఎం యోగి**

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దేశ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేసిందని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అలాగే ఎన్‌డీఏ సర్కార్ సేవా దృక్పథంతో వివక్ష లేని పాలనా ప్రయోజనాలను దేశంలోని ప్రతి పౌరుడికి అందించడానికి కృషి చేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గత పదేళ్లలో అసోం పునరుజ్జీవాన్ని సాకారం చేయడానికి తన నిబద్ధతను చాటుకుందని చెప్పారు. కాంగ్రెస్ తన పాలనలో అసోంలో అరాచకత్వం, అల్లర్లు, చొరబాట్లను ప్రోత్సహించిందని ఆరోపించారు. తద్వారా అసోంలో పౌరుల భద్రతకు ఆటంకం కలిగించిందని మండిపడ్డారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో యోగి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.

# నెర్వ్ సెంటర్‌గా అమరావతి

దేవతల రాజధాని పేరైన అమరావతిని పలకడం ఇష్టం లేకే మావిగన్ అనే పేరు జగన్ తెరపైకి తెచ్చారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. హిందూమతంపై ద్వేషంతో తిరుమల శ్రీవారికి అపచారం తలపెట్టిన వారు అమరావతి పేరు పలకటానికి ఇష్టపడతారా అని ప్రశ్నించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ ఒంటిమిట్టలో శ్రీరామకల్యాణంలో పాల్గొన్న సమయంలో లోక్?సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. రాజ్యసభలో బిల్లు పాస్ అయిన వేళ పోలవరం డయాఫ్రామ్ వాల్ కూడా పూర్తి అయ్యిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా వైఎస్సార్సీపీ నేతలు అహంకారం ప్రదర్శిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారన్నారు. ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. పార్లమెంటు ఓ చట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తామంటే ఎలా అని నిలదీశారు. దేశమంతా ఆంధ్రప్రదేశ్?కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారన్న సీఎం వారందరినీ తప్పుపట్టేలా వైఎస్సార్సీపీ వింత ప్రవర్తన ఉందని విమర్శించారు. రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలియడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ తిక్కకు పరిష్కారం ఏమిటో తనకు అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. ప్లాన్ ఏ మూడు ముక్కలాటైతే, ప్లాన్ బీ మావిగన్ అనే మనస్తత్వం ఎవరికీ అంతుబట్టట్లేదని మండిపడ్డారు. కొందరు సైకో అంటుంటే ఇంకొందరు ఇంకేదో అంటున్నారని దుయ్యబట్టారు. తెలుగుజాతి ఉనికి లేకుండా చేయాలని విషం కక్కటం నీచమని ధ్వజమెత్తారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశామన్న చంద్రబాబు 4 ఆఫీసు భవనాలు నిర్మించేస్తే రాజధాని అయిపోదని స్పష్టం చేశారు.

నెర్వ్ సెంటర్?గా అమరావతి: విద్య, ఉద్యోగం, విజ్ఞానం లాంటి అంశాలకు నెర్వ్ సెంటర్?గా అమరావతి మారుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతి అభివృద్ధితోపాటు విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తయితే అభివృద్ధి ఆటోపైలట్‌గా జరిగిపోతుందన్నారు. ప్రపంచంలోని వేర్వేరు ప్రాజెక్టులు ఈ మోడల్‌లోనే అభివృద్ధి అయ్యాయని తెలిపారు. 2029లో మళ్లీ ప్రధాని మోదీతో ఈ ప్రాజెక్టులన్నీ ప్రారంభింపచేస్తామన్నారు. అమరావతి అజేయం, శాశ్వతం, అన్ స్టాపబుల్ దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే మిగిలిపోతాయని సీఎం స్పష్టం చేశారు. దేశానికి అమరావతి ప్రైడ్?గా నిలుస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. అందుకే అమరావతి తీర్మానం పెట్టి పార్లమెంటుకు పంపితే దానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని వివరించారు. బ్లూ, గ్రీన్ సిటీగా, అధునాతన నగరంగా అమరావతిని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేశామన్నారు. రహదారులు, విద్యుత్ కోసం డక్ట్?లు, క్లీన్ అండ్ గ్రీన్ విధానంలో చేపట్టామన్నారు. 1,307 ఎకరాలను 113 సంస్థలకు రాజధానిలో భూములు కేటాయించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

తెలంగాణకు మేము వ్యతిరేకం కాదు: రాష్ట్ర విభజన నాటి కష్టాలను చంద్రబాబు గుర్తుచేశారు. తెలంగాణకు తాము వ్యతిరేకం కాదని మొదటి నుంచీ చెప్తున్నానని ఆ రాష్ట్రానికి నష్టం కలగాలని ఎప్పుడూ కోరుకోనని తేల్చిచెప్పారు. తెలంగాణకు హైదరాబాద్ ఉందన్న సీఎం మనకి అలాంటి నగరం కావాలని ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో అమరావతి ఉందని తెలిపారు. అమరావతి కి అటు 12, ఇటు 12 పార్లమెంట్ స్థానాల మధ్యలో ఉందన్నారు. అమరావతి పేరుకి ప్రదేశానికి ఒక చరిత్ర ఉందని గుర్తుచేశారు. అమరావతిని వ్యతిరేకించినా గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే అమరావతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. శంషాబాద్?లో భూములు ఇచ్చిన వారంతా కోటీశ్వరులు అయ్యారని గుర్తుచేశారు. నాలెడ్జి ఎకానమీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు వేసిన పునాదుల వల్ల మోస్ట్ లివబుల్ సిటీగా అది మారిందన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు.

నేను కూడా స్వీట్ తింటా: అమరావతిని వైఎస్సార్సీపీ నాశనం చేస్తే తాము శాసనం చేశామని సీఎం తెలిపారు. ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత లభించటం ప్రజా విజయమన్నారు. అమరావతికి చట్టబద్ధత లభించినందుకు మీడియా ప్రతినిధులందరికీ స్వయంగా స్వీట్లు పంచారు. ఆనందంలో ఇవాళ తాను కూడా స్వీట్ తింటానంటూ చంద్రబాబు రుచి చూశారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్లేదు తమకు స్వార్థ రాజకీయమే ముఖ్యం అన్నట్లు వైఎస్సార్సీపీ వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అమరావతి అడుగు పడిన సమయంలోనే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని దుయ్యబట్టారు. అమరావతిపై వ్యతిరేకతతో ప్రపంచబ్యాంకుకు కూడా లేఖలు రాయడం సహా అరాచకం సృష్టించే ప్రయత్నించారని విమర్శించారు. అమరావతిని ఎడారి, శ్మశానం అనడంతో పాటు భూకంపాలు వస్తాయని తప్పుడు ప్రచారం చేశారని ఆక్షేపించారు. ఎన్ని విధాలా రాజధానిని నష్టపరచాలో అంతా చేశారని ఇప్పటికీ చేస్తునే ఉన్నారని ధ్వజమెత్తారు.

## తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ హెచ్?సీసీలోని నోవాటెల్?లో ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్–2026లో పాల్గొన్న సీఎం టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్?ఏలోనే ఉందని అన్నారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు.

ప్రజల డీఎన్?ఏలోనే ఉంది : నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్?లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్– 2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్?ఏలోనే ఉందన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని అన్నారు.

**అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులు :** చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దఎత్తున సహకరిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల చెప్పారు. చేనేతలకు తమ ప్రభుత్వం చేతినిండా పని కల్పిస్తోందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను తెలంగాణ నేతన్నలు ఉత్పత్తి చేస్తున్నారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు నిర్మిస్తున్నట్టు చెప్పుకొచ్చారు.

**తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలి :** తాము ప్రపంచస్థాయి ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యూలర్ హబ్స్‌ను నిర్మిస్తున్నామని మంత్రి శ్రీధర్? బాబు పేర్కొన్నారు. ఎంత ఉత్పత్తి చేస్తామని అడగొద్దని ఎంత నాణ్యతతో వస్త్రాలు తయారు చేస్తామో చూడాలన్నారు. ఇక్కడ ఒక ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నామన్న ఆయన మేడ్ ఇన్ తెలంగాణ అనేది కేవలం లేబుల్ మాత్రమే కాదు అది విశ్వసనీయతకు, నైతిక శ్రమకు భరోసా అని చెప్పారు. చేనేత పరిశ్రమ ఆత్మ దెబ్బతినకుండా తమ ఆర్థిక వ్యవస్థలను వృద్ధి చేసుకోగలమనే భరోసాకు అది ఒక ప్రతీక అని అన్నారు. పర్యావరణ పరిరక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతన్న సీఎం తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

## ఇండియన్ నేవీ అమ్ములపొదిలోకి ఐఎన్ఎస్ 'అరిదమాన్'

అరిదమాన్‌ను ఈ నౌకను అనేక నెలల పాటు సముద్ర పరీక్షలు చేసిన తర్వాత నౌక దళంలోకి ప్రవేశపెట్టారు. ఐఎన్ఎస్ అరిహంత్ భారత్? మొట్టమొదటి స్వదేశీ అణు జలాంతర్గామి. దీనిని జూలై 2009లో ప్రారంభించి 2016లో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. రెండో నౌక ×చీూ అరిఘాట్‌ను ఆగస్టు 2024లో ప్రవేశపెట్టింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్న కొన్ని దేశాల జాబితాలో భారత్? కూడా చేరింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వద్ద ఈ జలాంతర్గాములు ఉన్నాయి.

**శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం**

స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన తారాగిరి భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17–ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ, చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు వివరించాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ యుద్ధనౌక ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను కలిసిన ఎఫ్ ఆర్ టి ఐ నేతలు



**సైదాపురం - విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ,ఏప్రిల్ 03 :** న్యూఢిల్లీ నుంచి తిరుపతి వచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అథారిటీ శ్రీమతి.సాయిని.విజయ భారతి ని, ఫోరం ఫర్ ఆర్ టి ఐ జాతీయ కమిటీ నేత కుప్పాల. అజయ్ ప్రసన్న కుమార్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే చంద్ర శేఖర్ రాయల్, సైదాపురం మండలం పోతేగుంట వాసి నెల్లూరుజిల్లా ఎఫ్ ఆర్ టి ఐ అధ్యక్షులు డాక్టర్ కడివేటి.నారాయణ, శ్రీ క్రిష్ణ సేవాసమితి ఫౌండర్ ప్రెసిడెంట్ , విజయవాడ రైల్వే డివిజన్ మాజీ డి ఆర్ యు సి మెంబర్ మయూరి శ్యామ్ సుందర్,స్వయం సేవకులు పెద్దలు కుప్పారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా,ఆర్ టి ఐయాక్ట్, హ్యూమన్ రైట్స్,లోకాయుక్త చట్టముల మీద సామాన్య ప్రజల కు కూడా అవగాహనలు పలు మాధ్యమముల ద్వారా కల్పిస్తూ, ప్రజలు హక్కులు, విధులను బాధ్యతా యుతంగా పాటించే విధంగా ఉంటూనే,సామాన్య ప్రజల పక్షాన నిలుస్తూ అవినీతి అధికారులును మీద చట్టబద్దంగా చర్యలు చేపట్టే విధంగా ఆర్ టి ఐ చట్టం ఉపయోగించి, అవినీతి కి వ్యతిరేకంగా కార్యాచరణ చేస్తూ, ఆంధ్రా,తెలంగాణ, మొదలు రాష్ట్రంలలో కూడా ఎఫ్ ఆర్ టి ఐ సంస్థ, గవర్నమెంట్ తో సమన్వయం చేసుకుంటూ, చేపట్టే విధానాలు చాలా బాగా ఉన్నాయ ని కొనియాడుతూ,ఈ దేశ వ్యాప్తంగా,సమాజంలో,ఎక్కడ ఐనా కుల,మతాలకు అతీతంగా ఎవరి మానవ హక్కులకు భంగం జరిగినా కూడా, రాష్ట్రంలో ఉన్న అథారిటీ దృష్టి కి కానీ, డైరెక్ట్ గా న్యూఢిల్లీలోని తమ కేంద్ర కార్యాలయం శాఖ లోని తమ ఆఫీసు దృష్టికి తీసుకు వస్తే , వెంటనే వారికి న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, ఎఫ్ ఆర్ టి ఐ నేతలకు,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అథారిటీ హామీ వారు హామీ యిచ్చారు.

## నాలుగునెలల గా సిలిండర్ యివ్వకుండా నీకు సిలిండర్ రాలేదని చెప్పడంతో గ్యాస్ వాహనాన్ని దేవరవేమూరులో ఆడుకున్న మహిళలు

**సైదాపురం,విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్, ఏప్రిల్ 03** సైదాపురం మండలం దేవరవేమూరు లో చదువు లేని బుకింగ్ అవగాహన కూడా తెలియని మహిళలను గ్యాస్ యివ్వకుండా ఏజెన్సీ సిబ్బంది మీకు సిలిండర్ రాలేదని మొండి చేయి చూపుతుండటం తో చీపురు తో గ్యాస్ సిలిండర్ అడ్డు పెట్టి మాకు నిండు సిలిండర్ యివ్వనిదే కదిలించడానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు చెపుకుంటారా ఎవ్వరికైనా చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యం సమాధానం తో గ్యాస్ లబ్ధిదారులు మరింత కోపోద్రిక్తులు మారారు. 949.50 రూపాయలు ఆన్ లైన్ లో చెల్లిస్తే మెయిన్ రోడ్డు లో సిలిండర్ దించి 40 రూపాయలు లబ్ధిదారుల దగ్గర వసూలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇంటి వద్దకు గ్యాస్ బండి రావాల్సి ఉండగా మెయిన్ రోడ్డుకు ఆ సమయం లో మెయిన్ రోడ్డు లో ఉంటే బండిని ఆపితేనే యిస్తున్నారు. బండి వచ్చింది తెలియక రోడ్డు పైన బండి ఆపకుంటే ఆన్ లైన్ లో చేసిన గ్యాస్ బుకింగ్ ను రద్దు చేస్తున్నారు. గ్యాస్ బుక్ చేసుకుని ఆఫ్ లైన్ లో డబ్బులు కట్టాల్సి ఉంటే అయితే గ్యాస్ యిచ్చే సినట్టు ఎవరో ఒకరి దగ్గర ఎక్కువ మొత్తానికి బ్లాక్ లో ఏజెన్సీ సిబ్బంది చేతి వాటం ప్రదర్శి స్తున్నారని లబ్ధిదారులు మండి పడుతున్నారు. ఇంతకీ బుక్ అయిన సిలిండర్ లను సిమెండ్ రోడ్డు వున్న వీధుల్లోకి రాకుండా మెయిన్ రోడ్డు లో దించి అదనంగా 40 రూపాయలు బాదుడు ఏంటో అర్థం కావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆసియా దేశం లో గ్యాస్ ఉత్పత్తి అయ్యే దేశం పై అమెరికా పెత్తనం కోసం వచ్చిన యుద్ధం తంటా భారతదేశం లో గ్రామీణ పట్టణ సిటీ ప్రజలం గ్యాస్ కు తంటాలు పడాల్సి వస్తుందని మహిళలు వాపోతున్నారు.డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ద్వారా గ్రామీణ ప్రజలకు గ్యాస్ డోర్ డెలివరీ చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

## పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తక్షణం 4 వేల కోట్లు కేటాయించాలి : సిపిఐ డిమాండ్

**నెల్లూరు :ఏప్రియల్. 3/(విజ్ఞాన్ ప్రతినిధి )** పూలసుబ్బయ్యవెలుగొండ ప్రాజెక్టు ప్రభుత్వం వెంటనే 4000 కోట్ల రూపాయలు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దామా అంకయ్యులు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నాడు మార్కాపురం ప్రాంతం చెందిన మాజీ శాసనసభ్యులు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు చేసిన పోరాటం ఫలితమే ఈరోజు ఆ ప్రాజెక్టు ఏర్పడిందని అయితే ఆనాటి పాలకులు ఆ ప్రాజెక్టుకు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుగా నామకరణం చేయటానికి వెనుక సిపిఐ అవిరుల పోరాటం ఉన్నదని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అరికెల సాయి గుర్తు చేశారు.అసలు వెలిగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వానిది చిత్తశుద్ధా? లేక వంచనా?జూన్ నాటికినీరిస్తామన్నా రు. నిధులేవి చంద్రబాబు?అరకొర బడ్జెట్‌తో ప్రాజెక్టు పూర్తి సాధ్యమేనా?4000 కోట్లు కేటాయించండీ ప్రాజెక్టుపనులనుయుద్ధప్రాతిపదికన పూర్తి చేయండిఆర్ ఉ ఆర్ ప్యాకేజీకి1000 కోట్లు 11 గ్రామాల నిర్వాసితుల సమస్యలనుపరిష్కరించండి బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి, జూన్ నాటికి నీరిస్తామంటూ ప్రజలను మభ్యపెట్టడం ఆపాలి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్లు ఈ ప్రాజెక్టు కొరకు కేటాయిస్తూ అందుకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మరిన్ని నిధులు సేకరించి ఈ ప్రాజెక్టును పూర్తి



చేయాలి ఈ ప్రాజెక్టును పూర్తి చేయటం వల్ల ఆ ప్రాంతంలోని రైతుల కు ఎంతో మేలు చేసిన వారు అవుతారని దీనివలన ఇటీవల ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా కూడా ఎంతో వెనుకబడినది ఈ ప్రాజెక్టు పూర్తి అవడంతో ఆ జిల్లాలో అభివృద్ధి చెందేద్దు కూడా ఎంతో అవకాశం ఉంటుంది అదేవిధంగా ప్రకాశం నెల్లూరు జిల్లాలోని రైతాంగం కూడా ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కనుక తక్షణం ఈ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అలా కాని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఈ ప్రాజెక్టు కోసం రాజీలేని పోరాటం చేయడానికి వెనుకాడదని ప్రభుత్వాన్ని సిపిఐ నాయకులు అరిగెల సాయి దామ అంకయ్యులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి మధు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షాన్ వాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, శంకర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట.





నెల్లూరు నగరం లోని వెంకటేశ్వరపురం యన్ టి ఆర్ టిడ్కోగృహ సముదాయం లో శుక్రవారం ముత్యాలమ్మ అరుగు పై అమ్మ వారి విగ్రహంను ప్రతిష్ట జరిగింది.. ఈ కార్యక్రమం లో భక్తులు మరియు మిడతల రమేష్, నరాల సుబ్బారెడ్డి, ఏ వీ రాజేంద్ర ప్రసాద్, శశి చిన్న రామ్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలన లో మహిళల పై దాడులు

**-త్వరలో జాతీయ కమిషన్ ను కలుస్తాం : కాకాణి పూజిత**




**నెల్లూరు సిటీ.. ఏప్రియల్ /3..(విజ్ఞాన్ ప్రతినిధి )** రాష్ట్రం లో కూటమి పాలన లో దాడులు దౌర్జన్యలు అఘాత్యాలు పెరిపోతున్నాయని మహిళల కు రక్షణ కరువైందని అన్నారు వైసీపీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత శుక్రవారం జిల్లా వైసీపీ కార్యాలయం లో మీడియా సమావేశంనిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడు తూ మహిళల పై జరుగుతున్న దాడులను నియంత్రణ చేయకుండా కూటమి ప్రభుత్వం వ్యవహారిస్తుందని ఇది దుర్మార్గన్నారు... ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ఏమైపోయాడని మహిళల రక్షణ కు ఏ చర్యలు తీసుకుంటున్నా రో ముఖ్య మంత్రి చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు.. జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ తప్పుచేస్తే పవన్ కళ్యాణ్ ఎందుకు ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.. అన్ని సంఘటన ల పై త్వరలో జాతీయ మహిళా కమిషన్ ద్రుష్టి కీ తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు మొయిళ్ల గౌరీ,కే. లక్ష్మి సునంద, శేషమ్మ, వజ్రమ్మ, కృష్ణ వేణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడి చర్యను ఖండిస్తున్నాం .

**- సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య మాదిగ .**



నర్సీపట్నం పండుగలో ఉత్సాహంగా దప్పు కొడుతున్న దళితుడి పై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అకారణంగా చేయి చేసుకోవడం పట్ల సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య మాదిగ తీవ్రంగా స్పందించారు . శాసనసభ స్పీకర్ గా ఉండి ఇలాంటి చర్యకు పాల్పడడం సిగ్గుచేటన్నారు . గౌరవ స్థానంలో ఉన్న అయ్యన్నపాత్రుడు దళితుడైన భాస్కర్ రావు చెంప చెళ్లుమనిపించారని , ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రదేశాల్లో ప్రజల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్న కనీస జ్ఞానం అయ్యన్నపాత్రుడికి లేదా అని ప్రశ్నించారు . ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పార్టీ అధిష్టానం ఆయనపై చర్యలు తీసుకోవాలని , వెంటనే అయ్యన్నపాత్రుడు మాదిగలకు క్షమాపణ చెప్పాలని , ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు . గౌరవప్రదమైన శాసనసభను నడిపే స్పీకర్ తప్పు చేస్తే , రాష్ట్రంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేలు తప్పు చేసినట్లుగా భావించాలని , ఈ చర్యను రాష్ట్రంలో ఉన్న దళిత సంఘాలన్నీ ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని , రాష్ట్ర ప్రభుత్వం స్పీకర్ అయ్యన్నపాత్రుడిని వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు . అలా జరగని పక్షంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు .

# కనసాని వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**దుత్తలూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ఏప్రిల్ 3** దుత్తలూరు మండలం పాపంపల్లి గ్రామంలో కనసాని సుబ్బారెడ్డి రామసుబ్బమ్మ దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి వినీత వివాహ మహోత్సవమునకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై, నవ వధూవరులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుఖ సంతోషాలతో నిండిన కొత్త జీవితాన్ని విష్ణువర్ధన్ రెడ్డి – – వినీత దంపతులు పరస్పర అవగాహన, ప్రేమ, గౌరవంతో ముందుకు తీసుకెళ్లాలని, కుటుంబానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆకాంక్షించారు.

# కర్మ



భారతీయ తత్వశాస్త్రం ప్రకారం
మనిషి చేసే ప్రతి పనికి
దానికి తగిన ఫలితాన్ని
అనుభవించక తప్పదనే
సిద్ధాంతాన్ని ఇది సూచిస్తుంది
ఇది కేవలం విధి కాదు
మన పనుల యొక్క పర్యవసానం
కర్మ అనేది ఒకటి ఉంది
నువ్వూ తప్పక చూస్తావ్
కాకపోతే కొంచం ముందు వెనుక
నువ్వు నమ్మిన మనిషిని
ఎంత బాధ పెడతావో పెట్టు
తర్వాత అంతకు మించి
ఎక్కువగా బాధ పడతావ్
కాకపోతే కొంచం టైం పడుతుంది
నీకు ద్రోహం చేసిన వాళ్ళు
నీ ప్రమేయం లేకుండానే
నీతోనే శిక్షింపబడతారు
దాని పేరే కర్మ సిద్ధాంతం
ఎంత మంది హృదయాలను
గెలుచుకోవాలి నువ్వు
అనే ఆలోచన కంటే
ఎవరి హృదయాన్ని కూడా
గాయపరచకూడదు
అని మాత్రం ఆలోచిస్తే చాలు
మనకంటే మంచివారు
ఇంకెవ్వరూ ఉండరు.

**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వింజమూరు



**విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** వింజమూరు పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన గరుడసేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పుణ్య కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై స్వామివారిని దర్శించుకొని, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి గరుడ వాహనంపై విరాజిల్లుతున్న స్వామివారి దర్శనం పొందుతూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ పవిత్ర బ్రహ్మోత్సవాలు ప్రాంత ప్రజలకు శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆనందభరితమైన జీవితం గడపాలని, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని మనసారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక, ప్రజలు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో స్వామివారి ఆశీస్సులు పొందారు.

## జనసేన నగర కార్యాలయానికి ఒనుడా చైర్మన్ షేక్ రియాజ్

**- ఘన స్వాగతం పలికిన దుగ్గిశెట్టి సుజయ్ బాబు**



నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో ఉన్న జనసేన నగర పార్టీ కార్యాలయానికి శుక్రవారం ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ విచ్చేశారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆహ్వానం మేరకు ఆయన నగర పార్టీ కార్యాలయానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా సుజయ్ బాబు.. రియాజ్ కు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. రికార్డు స్థాయిలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు చేసిన జనసైనికులకు ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జనసేన పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రిజనల్ కో–ఆర్డినేటర్ కోల విజయలక్ష్మి , జిల్లా కార్యదర్శి షేక్ అలియా , నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు , నగర కార్యదర్శి ఆముదాల సుమంత్ , డివిజన్ ఇంచార్జులు చిత్తూరు రాము , బిల్ల ఉదయ్ కిరణ్ , వెంకటరమణ , రామిశెట్టి సుజిత్ , శ్రీనివాసులు నాయుడు , నగర నాయకులు ప్రవీణ్ యాదవ్ , మంచికంటి శ్యామ్ , ప్రభు సాయి , మణికంఠ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

